KR TV

మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 సంచిక :120 | ఆదివారం 30 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 వెల: 3 రూ/-

## కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం : ఎమ్మెల్సీ కవిత



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అవసరమైతే మేం కూడా ఢిల్లీకి వచ్చి, బీజేపీపై పోరాటం చేస్తాం కానీ, కాంగ్రెస్ పార్టీని మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు. కామారెడ్డిలో శుక్రవారం నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొన్నారు.

2 లో

## గురుకులాల నిర్వహణ వైఫల్యానికి

### ఇదొక నిదర్శనం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ని ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు.



2 లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. సిట్ విచారణకు హాజరైన శ్రవణ్‌రావు



ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు శ్రవణ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. శనివారం తెల్లవారు జామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన.. విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు.

2 లో

# ఒక్క సంతకంతో ఆ పని చేస్తా.. సీఎం రేవంత్ హాట్ కామెంట్స్..



2 లో

**తెలంగాణను పాలించే శక్తిని కొడంగల్ ప్రజలు తనకు ఇచ్చారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందన్న బాధ ఉండొచ్చు..వాళ్లను పట్టించుకోవద్దని అన్నారు. తానేం చేస్తానో ఏం చేయనో... మీకంటే ఎక్కువగా ఎవరికీ తెలియదని చెప్పారు. శనివారం కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. పలు భివృద్ధి కార్యక్రమాల్లో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీనే అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.**

కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి.. ఎమ్మెల్యే నిధుల నుంచి 25శాతం మంజూరు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయని.. మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదని అన్నారు. చిట్టీ రాసిస్తే చాలు తాను కొడంగల్‌కు వచ్చి అన్నీ సమస్యలు పరిష్కరిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

**అంబేద్కర్ రాజ్యాంగం వల్లనే సాధ్యం..**

అలాగే వికారాబాద్ జిల్లా కొడంగల్‌లోని తన నివాసంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ జిల్లా సన్నాహక సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించడం.. గాంధీని హత్య చేసిన వారిని ప్రోత్సహించేలా మాట్లాడిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. దేశంలో ఇంత మంది పదవులు అనుభవిస్తున్నామంటే అది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమని ఉద్ఘాటించారు. దళిత గిరిజన ఆదివాసీ వెనకబడిన వారంతా సమానమనే స్ఫూర్తి అంబేద్కర్‌దని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# సిమ్లాలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు..

## ప్రభుత్వం కీలక ఒప్పందం




2 లో

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) , మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్‌ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది. ఇందులోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందం కుదిరింది. సెలి (400 మెగావాట్లు ), మియార్ (120 మెగావాట్లు ) జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం తీసుకోనుంది. తెలంగాణ క్లీన్‌అండ్ గ్రీన్‌ఎనర్జీ పాలసీ 2025 లో భాగంగా 2030 నాటికి 20 మెగావాట్లు, 2035 నాటికి 40 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యంగా పెట్టుకున్నారు.

## ఆ రెండూ తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు



2 లో

ఉచిత పథకాలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఒకే దేశం – ఒకే ఎన్నిక అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్నీ ఫ్రీ.. ఫ్రీ.. అంటూ ఓట్ల కోసం రాజకీయ నాయకులు జనాల్ని ఆకట్టుకుంటున్నారని ఆవేదన చెందారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి పథకాలు తీసుకురావాలని సూచించారు. ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితికి తెలుగు రాష్ట్రాలను తీసుకొచ్చారని కీలక వ్యాఖ్యలు చేశారు. అప్పులు అనేవి ఫ్రీగా రావనే వాస్తవాన్ని పాలకులు గుర్తించాలని అన్నారు.


## సన్నబియ్యం పంపిణీపై

### ప్రభుత్వం మరో కీలక నిర్ణయం



సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేపటి నుంచి ప్రారంభిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. రేపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సహా మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణలో రైతులకు శుభవార్త..



2 లో

**నేటిమాట**

“ఇతరులపై ఆధారపడటం కన్నా స్వతంత్రంగా జీవించడం గొప్పది.”



-భగత్ సింగ్

## ఎన్నికలప్పుడే గుర్తుకొచ్చిందా


### తమిళనాడు సీఎంపై కిషన్ రెడ్డి ఫైర్

దేశంలో మూడు భాషల ఫార్ములా కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోనే రూపుదిద్దుకుందని, దేశంలో హిందీ తప్పనిసరిగా నేర్చుకోవాలని మోడీ ప్రభుత్వం ఎప్పుడు ఒత్తిడి చేయలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త విద్యా విధానం తీసుకొచ్చేందుకు తమిళనాడుకు చెందిన కస్తూరి రంగన్ నేతృత్వం వహించారని, ఆయన సూచనల మేరకే 2022లో కేంద్ర ప్రభుత్వం ఈ కొత్త విద్యా విధానం తీసుకొచ్చిందని తెలిపారు. శనివారం ఆయన ఓ మీడియా కాంక్లేవ్?కార్యక్రమంలో మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల తరువాత తమిళనాడు సీఎం స్టాలిన్‌కు కొత్త ఎడ్యుకేషన్ పాలసీ గుర్తుకొచ్చిందని, ఎన్నికలు వస్తుండటంతో ఆయనకు ఎక్కడ లేని సమస్యలు ఆయనకు గుర్తొస్తాయని ఎద్దేవా చేశారు.



2 లో

# తెలంగాణలో రాక్షస, రాబందులు పాలన నడుస్తుంది



2 లో

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో ప్రస్తుతం రాక్షస, రాబందుల పాలన నడుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మీద 83 కేసులు ఉన్నప్పటికీ, ఆయన సీఎం, హోంమంత్రి హోదాలో ఉండడం దౌర్భాగ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, “రేవంత్ రెడ్డి బాధితుడు, ఫిర్యాదుదారుడు, హోంమంత్రి, జైలు సూపరింటెండెంట్, తలారీ.. ఇలా అన్నీ ఆయనే అయ్యాడు” అని ఆరోపించారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...



## కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. బీసీ డిక్లరేషన్ చేసిన నిజామాబాద్ జిల్లాలోనే ఒక్క బీసీ బిడ్డకు కూడా ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ వంచించిందని అన్నారు. అలవిగాని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. చరిత్రలో నిలిచిపోయే పనులు చేయాలి కానీ చరిత్ర హీనులుగా మిగలవద్దని సూచించారు. ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకపోతే కాంగ్రెస్ పార్టీ చరిత్రహీనులుగా మిగిలిపోతుందని అన్నారు. బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్.. బడే భాయ్‌కి అప్పగించారని తెలిపారు. కోర్టులకు వెళ్తారా.. లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా అనేది తమకు సంబంధం లేదని.. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు

కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. తెలంగాణలో కంటే ఎక్కువగా ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని ప్రశ్నించారు. బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్‌మెంట్ ఎందుకు దొరకడం లేదని నిలదీశారు. తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని కోరారు. రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగణన నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని అన్నారు. 4,500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదని అన్నారు. కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించిందని చెప్పారు. తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బీజేపీ ఎంపీలు పార్లమెంటులో గళమెత్తాలన్నారు.

# ఒక్క సంతకంతో ఆ పని చేస్తా..

## సీఎం రేవంత్ హాట్ కామెంట్స్..

మొదటి పేజీ తరువాయి

అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించారు..

'మన కళ్ల ముందు కనిపించే దేవుడు బాబా సాహెబ్ అంబేద్కర్. పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహం ఉంటుందని... అలాంటి అంబేద్కర్‌ను అమిత్ షా అవమానించడం దారుణం. అందుకే ఇలాంటి వారిని.. వారి మాటలను ఖండించాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చిన పిలుపుతో ఈ కార్యక్రమం చేపట్టాం. మీరు ఆశీర్వదించి ఆదరించినందుకే నేను సీఎంగా ఉన్నా. కొడంగల్‌లో ఇంతకు ముందు ఎంత మంది ఎమ్మెల్యేలుగా ఉన్నా.. పెద్ద పదవి ఇవ్వలేదు.. అందుకే అన్ని విధాలుగా కొడంగల్ వెనుకబడి పోయింది. సిద్దిపేట, సిరిసిల్లా, గజ్వేల్‌కు నిధులు తీసుకుని పోవాలని బీఆర్ఎస్ నేతలు కలలు కన్నారు. కొద్ది మంది అమాయకులను రెచ్చగొట్టి వ్యతిరేకత చూపిస్తున్నారు. వారు ఇచ్చిన పరిహారం కన్నా ఎక్కువ పరిహారం.. వారికి ఉద్యోగం వచ్చేలా చేస్తా.. ఒకవేళ స్కిల్ లేకుంటే ట్రైనింగ్ ఇచ్చి..భూములు ఇచ్చిన ప్రతీ ఇంటికీ రెండు ఉద్యోగాలు ఇప్పిస్తా. కొడంగల్‌కు అతి పెద్ద ఉద్యోగం నాకు సీఎం ఉద్యోగం మీరు ఇచ్చారు.. మీకు ఉద్యోగం వచ్చేలా చేసే బాధ్యత నాది' అని సీఎం రేవంత్‌రెడ్డి మాటిచ్చారు.

కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తా..

'రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.. ఇంకో రూ.10 వేల కోట్లతో కొడంగల్‌ను మరింత అభివృద్ధి చేస్తా. నా దగ్గరకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ సాయం చేశా.. కానీ నేను పైసా కూడా ఎవరినీ అడగలేదు. ఎవరూ ఏ పార్టీలో ఉన్నా కొడంగల్ అభివృద్ధికి కలసి రావాలని విజ్ఞప్తి. ఒకప్పుడు రూ.30 వేలకు ఎకరా భూమి ఉన్న కొడంగల్‌లో అభివృద్ధి పనులు జరిగితే కోట్ల రూపాయలకు ఎకరా భూమి అవుతుంది. అప్పుడు అందరూ కోటీశ్వరులవుతారు. కులగణన చేసిన ఘనత మాదే.. దీని వల్ల దామాషా పద్ధతిలో నిధుల కేటాయింపు జరపొచ్చు. మరో పదేళ్లు అధికారం మనదే.. అది కూడా కొడంగల్‌కే ఉంటుంది. కొంతమంది గుంట నక్కల్లా కాచుకు కూర్చున్నారని.. వారి ఆశలు మాత్రం పూర్తి కావు. ఈ పదేళ్లు మన జీవితంలో చాలా ముఖ్యం.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మన అజాగ్రత్త వల్ల 2018లో వెనుకబడ్డం.. కానీ నా అదృష్టాన్ని ఎవ్వరూ గుంజుకోలేదు.. నా జీవితంలో ఎంపీ, పీసీసీ అధ్యక్షుడు.. తర్వాత సీఎంగా అయ్యా. ఈ సారి జరుగబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రతీ రోజూ కొడంగల్ నుంచి ఓ మండలం వారికి అసెంబ్లీ సమావేశాలు తిలకించే విధంగా చేస్తా.. మా తడాఖా ఏంటో చూపించాలని మిమ్మల్ని అసాంబ్లీకి పిలుస్తా. స్థానిక సంస్థల ఎన్నికలు కలిసి కట్టుగా పని చేయాలి. జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## ఎన్నికలప్పుడే గుర్తుకొచ్చిందా: తమిళనాడు సీఎంపై కిషన్ రెడ్డి ఫైర్

నాలుగేళ్లలో తమిళనాడులో ఏం జరిగిందో అందరికీ తెలుసునని అవినీతి, లిక్కర్ స్కామ్ నుంచి తమిళనాడు ప్రజలను పక్కదారి పట్టించేందుకు స్టాలిన్ కొత్త నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు. ప్రధాని మోడీ ఏ రాష్ట్రానికి వెళ్లినా అక్కడి భాషతోనే ఆయన ప్రసంగం ప్రారంభిస్తారని ప్రాంతీయ భాషలకు ఎంతో గౌరవం ఇస్తారని గుర్తు చేశారు. ఉన్నత పాఠశాల విద్య వరకు మాతృభాషలోనే చదువుకోవాలని కొత్త విద్యా విధానం చెబుతోందని, తమిళనాడు నుంచి ఆలిండియా సర్వీసులకు ఎవరైనా ఎంపికై ఉత్తరప్రదేశ్ లో పనిచేయాల్సి వస్తే ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. హిందీ నేర్చుకుంటే ఉత్తరాదిలో పనిచేయడం సులభమని, తమిళనాడు డీఎంకే నేతల పిల్లలందరూ ఢిల్లీలో, ఉత్తరాదిన చదువుకుంటున్నారని డీఎంకే నేతలు నిర్వహించే విద్యాసంస్థల్లో హిందీ బోధన ఉందన్నారు.

వ్యాపారాల కోసం హిందీ అవసరం, రాజకీయాల వచ్చేసరికి అవసరం లేదు

తమిళనాడులో సీబీఎస్ఈ సహా ప్రైవేట్ విద్యాసంస్థల్లో హిందీ బోధన జరుగుతుందని, వ్యాపారాలు చేసుకునేందుకు హిందీ అవసరం కానీ రాజకీయాల వచ్చే సరికి హిందీ వద్దా అంటూ నిలదీశారు. ఆరాష్ట్ర ప్రజల్లో హిందీ విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదని, రాజకీయాల కోసమే డిఎంకె నేతలు, కాంగ్రెస్ నాయకులు ఈ నాటకాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికిప్పుడు తెలంగాణ, కర్ణాటకలో ఎన్నికలు జరిగితే బీజేపీ అధికారంలోకి వస్తుందని, ఇటీవల తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ రెండు సీట్లు గెలుచుకుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నుంచే 60 శాతం ఆదాయం వస్తోంది. అలాంటప్పుడు హైదరాబాద్‌ను వదిలి ఆదిలాబాద్‌లో ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నిస్తే ఎలా ఉంటుందన్నారు. దేశంలో కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. దేశాభివృద్ధి కోసం వివిధ ప్రాంతాల్లో ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. కొన్ని పార్టీలు రాష్ట్రాల్లో గ్యారంటీల పేరుతో ఇష్టానుసారంగా హామీలు ఇస్తున్నారని విమర్శించారు. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదికాదని, ఇతర పార్టీలు ఇచ్చిన గ్యారంటీలకు కేంద్రం ఎందుకు నిధులు ఇస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం తప్పకుండా అమలు చేస్తున్నామన్నారు. బీజేపీలో ప్రజాస్వామ్యం ఉంటుందని, కేసీఆర్ తర్వాత ఆపార్టీలో అధ్యక్షుడు ఎవరో చెప్పవచ్చని, బీజేపీలో అలా కాదు. జేపీ నడ్డా తర్వాత అధ్యక్షుడు ఎవరో ఆ దేవుడు కూడా చెప్పలేడన్నారు. బీజేపీ అధికారంలోకి రాకపోతే, మోడీ ప్రధాని కాకుంటే ఆర్టికల్ 370 రద్దు సాధ్యపడేది కాదని, రామజన్మభూమి ఆలయ నిర్మాణం జరిగి ఉండేది కాదన్నారు. పాకిస్తాన్ ఐఎస్ఐ కుట్రలు, సీమాంతర ఉగ్రవాద దాడులు కొనసాగుతూ ఉండేవి. బీజేపీకి అన్ని పార్టీలు భయపడుతున్నాయని రాజకీయంగా ఎదుర్కోలేక కొన్ని పార్టీలు ఏకమవుతున్నాయని మండిపడ్డారు. వారసత్వ పార్టీలన్నీ ప్రైవేటు కంపెనీలుగా మారి డబ్బులు దండుకోవడమే పనిగా పనిచేస్తున్నాయి. గతంలో డబ్బులు తెచ్చి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడికి ఇచ్చిన వారికే గనుల కేటాయింపులు జరిగేవి. ప్రస్తుతం పూర్తి పారదర్శకంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం వేలం ప్రక్రియ ద్వారా గనుల కేటాయింపు జరుగుతోందని స్పష్టం చేశారు.

## గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనం.. కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు ధ్వజం

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం చాలా బాధాకరమని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ కష్టసమయంలో వారి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు చనిపోతే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన అన్నారు.

చిన్న జ్వరానికే విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రావడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదొక నిదర్శనమని మండిపడ్డారు. ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం.. 2000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని నిలదీశారు. గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రాణాలను రక్షించే చర్యలు చేపట్టాలని సూచించారు. చనిపోయిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ.15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని బీఆర్ఎస్ తరపున డిమాండ్ చేశారు.

ఏం జరిగిందంటే..

పెద్ద శంకరంపేట మండలం చీలపల్లి గ్రామానికి చెందిన దార నిఖిల్ కుమార్ (14) సిర్గాపూర్ మండలం పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. ఆహారం బాగోలేకపోవడంతో వారం రోజులుగా అతను సరిగ్గా భోజనం చేయడం లేదు. దీంతో విద్యార్థి ఆరోగ్యం విషమించింది. ఈ విషయాన్ని నిఖిల్ తల్లిదండ్రులకు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తెలియజేశాడు. కంగారుపడిపోయిన తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు చేరుకుని.. నిఖిల్‌ను ఆస్పత్రికి తీసుకెళ్లారు. నారాయణఖేడ్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా.. సంగారెడ్డికి తీసుకెళ్లాలని వైద్యులు సూచించారు. అక్కడ ప్రైవేటు ఆస్పత్రిలో పరీక్షలు చేసిన వైద్యులు.. పరిస్థితి విషమంగా ఉందని.. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లాలని సూచించారు. హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం విద్యార్థి నిఖిల్ మృతిచెందాడు.

## సిమ్లాలో విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు.. ప్రభుత్వం కీలక ఒప్పందం

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమక్షంలో ఈ అవగాహన ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ విద్యుత్ సంస్థలు, హిమాచల్ ప్రదేశ్ లోని రెండు ప్రధాన హైడ్రో పవర్ ప్రాజెక్టులైన సెలి (400 మెగావాట్లు) , మియార్ (120 మెగావాట్లు) అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా పొందే విద్యుత్ తెలంగాణ రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్‌ఎనర్జీ పాలసీ 2025 ప్రకారం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడనుంది. ఇందులోని ప్రధానాంశాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాల మధ్య విద్యుత్ ఉత్పత్తి పై అవగాహన ఒప్పందం కుదిరింది. సెలి (400 మెగావాట్లు ), మియార్ (120 మెగావాట్లు ) జల విద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో తెలంగాణ భాగస్వామ్యం తీసుకోనుంది. తెలంగాణ క్లీన్‌అండ్ గ్రీన్‌ఎనర్జీ పాలసీ 2025 లో భాగంగా 2030 నాటికి 20 మెగావాట్లు, 2035 నాటికి 40 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం లక్ష్యంగా పెట్టుకున్నారు. హిమాచల్ జలవనరుల వినియోగం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ఖర్చుతో, విశ్వసనీయమైన, పర్యావరణ హిత విద్యుత్ సరఫరా చేయడం ఈ ఒప్పందం లక్ష్యంగా ఉండనుంది. హైడ్రో విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువ కావడమే కాకుండా థర్మల్ పవర్ తో పోల్చినపుడు ఆర్థికంగా మరింత తగ్గనుంది. హిమాచల్‌లో సంవత్సరానికి 9–10 నెలలు హైడ్రో పవర్ ఉత్పత్తికి అనుకూల వాతావరణం ఉండడంతో ఇక్కడి ప్రాజెక్టులను తెలంగాణ జెన్?కో నామినేషన్ పద్ధతిలో చేపడుతుంది. ఒక రకంగా ఇది అంతర్రాష్ట్ర విద్యుత్ సహకారానికి గొప్ప ఉదాహరణ కూడానని అధికారులు పేర్కొంటున్నారుజ. ఈ ఒప్పందం తెలంగాణ –హిమాచల్ మధ్య బలమైన సంబంధాలకు ప్రతిబింబంగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ "తెలంగాణ ప్రభుత్వ విధానం విద్యుత్ భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా సాగుతోందని, పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ కృషి సాగుతుందని, ఈ ఒప్పందం తెలంగాణ విద్యుత్ చరిత్రలో చారిత్రాత్మకమైన ఘట్టం గా నిలుస్తోంది " అని పేర్కొన్నారు.

ఈ ఒప్పంద కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, టీజీ ఎస్?పీడీసీఎల్?సీఎండి ముషారఫ్ ఫరూఖి, జెన్?కో హైడల్ డైరెక్టర్ సచ్చిదానంద, హిమాచల్ ప్రదేశ్ ఎనర్జీ డైరెక్టర్ రాకేష్ ప్రజాపతి, హిమాచల్ ప్రదేశ్ స్పెషల్ సెక్రటరీ ఎనర్జీ అరిందం చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# ముంబైని చిత్తుచేసిన గుజరాత్



పెద్ద పెద్ద ప్లేయర్స్ ఉన్న ముంబై ఇండియన్స్ టీమ్ ఈసారి ఆరంభం నుంచే బోల్తా పడుతోంది. ఇప్పటికి జరిగిన రెండు మ్యాచ్ లలోనూ ఓడిపోయింది. మొదటి మ్యాచ్ లో సీఎస్కే మీద మూడు వికెట్ల తేడాతో ఓడిపోయిన ముంబై ఇండియన్స్ ఈరోజు గుజరాత్ చేతిలో పరాజయం పాలైంది. టైటాన్స్ ఇచ్చిన 197 పరుగుల లక్ష్యాన్ని చేయలేకపోయింది. సూర్య కుమార్, తిలక్ వర్మ కష్టపడినా రోహిత్ తో సహా మిగతా బ్యాటర్లు అందరూ తక్కువ స్కోర్లకే పెవిలియన్ బాట పట్టడంతో ముంబై మ్యాచ్ ఓడిపోయింది. సూర్యకుమార్ 49 పరుగులు చేసి చివర్లో క్యాచ్ ఇచ్చి హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. దీంతో గుజరాత్ ముంబై ఇండియన్స్ మీద 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. జీటీ బౌలర్స్ లో సిరాజ్ కు 2, ప్రసిధ్ కృష్ణ 2, సాయి కిశోర్ 1, రబడా 1 వికెట్లు వచ్చాయి.

మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్..

అహ్మదాబాద్ వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరుగుతోన్న మ్యాచ్?లో గుజరాత్ టైటాన్స్ టీమ్ 7 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. ముందుగా టాస్ గెలిచిన ముంబై జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో గుజరాత్ బ్యాటింగ్ దిగింది. ఓపెనర్లుగా వచ్చిన సాయి సుదర్శన్(63), శుభ్‌మన్ గిల్(38) జట్టుకు మంచి ఆరంభాన్ని అందించారు. దూకుడుగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. 48 బంతుల్లో 75 పరుగుల భాగస్వామ్యం నమోదు చేశారు. దూకుడుగా ఆడుతుతున్న ఈ జోడీని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య విడదీశాడు. పాండ్య బౌలింగ్‌లో నమన్ ధీర్‌కు క్యాచ్ ఇచ్చి గిల్ ఔటయ్యాడు. ఆ తరువాత వచ్చిన జోస్ బట్లర్ (39) వరుస బౌండరీలతో హోరెత్తించాడు.

సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీ

మరో ఎండ్ లో సాయి సుదర్శన్ కూడా ముంబై బౌలర్లకు చిక్కకుండా బౌండరీలు బాదుతూ పరుగులు రాబాట్టాడు. దీంతో 11 ఓవర్లకు గుజరాత్ వంద మార్క్ దాటింది. ఈ క్రమంలోనే సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీ కంప్లీట్ చేసుకున్నాడు. అంతేకాకుండా ఇద్దరు కలిసి 50 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అనంతరం ముజీబుర్ రెహమాన్ బౌలింగ్‌లో రికెల్టన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగిన జోస్ బట్లర్ (39) వెనుదిరిగాడు.

# తెలంగాణలో రాక్షస, రాబందులు పాలన నడుస్తుంది

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. తెలంగాణలో ప్రస్తుతం రాక్షస, రాబందుల పాలన నడుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాదు, రేవంత్ రెడ్డి మీద 83 కేసులు ఉన్నప్పటికీ, ఆయన సీఎం, హోంమంత్రి హోదాలో ఉండడం దౌర్భాగ్యమన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "రేవంత్ రెడ్డి బాధితుడు, ఫిర్యాదుదారుడు, హోంమంత్రి, జైలు సూపరింటెండెంట్, తలారీ.. ఇలా అన్నీ ఆయనే అయ్యాడు" అని ఆరోపించారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తున్న పోలీసు అధికారులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే, రాజ్యాంగాన్ని ఉల్లంఘించిన అధికారులపై చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "పారదర్శకంగా పనిచేయాలని పోలీస్ అధికారులకు వారి కుటుంబ సభ్యులే సూచించాలి. అక్రమ ఆదేశాలు పాటిస్తున్న అధికారులు మూల్యం చెల్లించాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు.

సచివాలయంలో రేవంత్ రెడ్డి సైబర్ పెట్రోలింగ్ చేయాలని సవాల్ విసిరారు. "ఆర్ఆర్ ట్యాక్స్ కడితేనే సచివాలయంలో ఫైల్స్ కదులుతున్నాయి" అని ఆరోపించారు. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. ఒకేరోజు 10 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని వెల్లడించారు. "సైబర్ సెక్యూరిటీ బ్యూరోను రేవంత్ రెడ్డి రాజకీయ అవసరాలకు వాడుతున్నారు" అని ఆరోపించారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, "రేవంత్ సైన్యం పేరుతో కేటీఆర్‌ను ట్రోల్ చేస్తున్న వారిపై ఎలాంటి కేసులు పెట్టడం లేదు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కూడా బీఆర్ఎస్ నేతలను ట్రోల్ చేస్తున్నారు, అయితే ఆయనపై చర్యలు తీసుకోవడం లేదు. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు, కానీ బీజేపీపై మాత్రం ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదు" అని విమర్శించారు.

"హరీష్ రావును పెట్రోల్‌తో కాల్చుతానని మైనంపల్లి హనుమంతరావు అన్నా, కానీ ఆయనపై కనీసం కేసు పెట్టలేదు. ఒక వ్యక్తి మరో వ్యక్తిని కాల్చుతానంటే అది ఎలా సివిల్ కేసుగా మారుతుంది?" అంటూ ప్రశ్నించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

## ఆ రెండూ తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదు

ఎన్నికల్లో గొప్పలకు పోయి.. ఉచిత పథకాలు ప్రకటిస్తున్నారు.. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేసేందుకు ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. పరిధికి మించి అప్పులు చేస్తే.. ఇంకొన్నాళ్లకు అప్పులు కూడా పుట్టని స్థితికి వస్తారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూసి అప్పులు చేయాలని చెప్పారు. దేశంలోని ఇతర రాష్ట్రాల విషయం పక్కనబెడితే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని పాలకులు ఈ విషయాన్ని గమనించాలని అన్నారు. అనవసరమైన వాటిపై కాకుండా.. ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులపై పాలకులు దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రస్తుత పరిస్థితులు మెరుగుపరచడమే కాకుండా.. భవిష్యత్ గురించి కూడా ప్రభుత్వాలు ఆలోచించాలని అన్నారు.

విద్య, వైద్యం తప్ప మరేదీ ఫ్రీగా ఇవ్వకూడదని సూచించారు. తాను రాజకీయాలు విరమించి ప్రజాజీవనంలో మాత్రమే పాల్గొంటున్నా.. రాజ్యాంగంలో ఉన్నత పదవి నుంచి వచ్చాక రాజకీయాలు మాట్లాడకూడదు.. పదవీ విరమణ చేసాను కానీ పెదవి విరమణ చేయలేదు.. రాజకీయంగా కనిపించని రాజకీయ అంశాలు మాట్లాడతాను.. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశంపై అర్థవంతమైన చర్చ జరగాలి.. వ్యతిరేకించే వారు వ్యతిరేకించినా.. ప్రజలు అంటే దేశం ఒక నిర్ణయానికి రావాలి.. పార్లమెంటు ఉభయసభలకు, అసెంబ్లీల సభలకు ఒకేసారి ఎన్నికలు జరగాలి అని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అభిప్రాయపడ్డారు.


## తెలంగాణలో రైతులకు శుభవార్త..

మరో రెండు రోజుల్లో రైతు భరోసా నిధులు 90 శాతం మంది రైతుల ఖాతాల్లో జమ అవుతాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు. ఈరోజు మంత్రి ఖమ్మంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల వ్యవసాయ భూములు పరిశీలించడం జరుగుతుందని, అవి మినహా మిగతా వ్యవసాయ భూములకు రైతుబంధు నిధులు మరో రెండు రోజుల్లో జామవుతాయని చెప్పారు. ఉగాది రోజున ఖమ్మం జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి చెప్పారు. కొత్తగూడెం పట్టణంలో ఎయిర్ పోర్టు నిర్మించాలని కేంద్రమంత్రిని కలిసి కోరటం జరిగిందని, ఈ ప్రాంతంలో ఎయిర్ పోర్టు ఏర్పాటు చేస్తే దక్షిణ అయోధ్య గా భాసిల్లుతున్న భద్రాచలం దివ్య క్షేత్రం మరింత ప్రాచుర్యం పెరుగుతుందన్నారు. ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, ఆదిలాబాద్ మీదుగా జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. యాదాద్రి భద్రాద్రి జాతీయ రహదారి వల్ల గోదావరి పరివాహక ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు..

## సిట్ విచారణకు హాజరైన శ్రవణ్‌రావు

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడు శ్రవణ్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. శనివారం తెల్లవారుజామున దుబాయ్ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన.. విచారణ కోసం జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయానికి వచ్చారు. విచారణకు సహకరించాలని శ్రవణ్‌రావును సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించింది. ఆయన్ను అరెస్టు చేయొద్దని తెలిపింది. శ్రవణ్‌ను విచారిస్తే కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు భావిస్తున్నారు.



ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరో నిందితుడిగా ఉండి.. అమెరికాలో తలదాచుకున్న మీడియా సంస్థ నిర్వాహకుడు అరువెల శ్రవణ్‌రావుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఇటీవల నోటీసు జారీ చేసింది. శనివారం తమ ఎదుట విచారణకు హాజరు కావాలని అందులో సూచించింది. నోటీస్ ప్రతిని ఈనెల 26నే హైదరాబాద్‌లోని ఆయన కుటుంబసభ్యులకు అందించింది. గతేడాది మార్చి 10న పంజాగుట్ట ఠాణాలో కేసు నమోదైన వెంటనే ఆయన తొలుత లండన్‌కు.. అక్కడి నుంచి అమెరికాకు వెళ్లిపోయారు. సిట్ విచారణకు రాకుండా అక్కడే ఉండిపోయారు. ఇటీవలే ఆయనపై రెడ్‌కార్నర్ నోటీస్ సైతం జారీ అయింది. తనకు ముందస్తు బెయిల్‌ను నిరాకరిస్తూ తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఇటీవలే సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. దానిపై ఈనెల 24న జరిగిన విచారణలో అరెస్ట్ చేయకుండా ఆయనకు మధ్యంతర ఉపశమనం లభించింది. పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని షరతు విధించింది. అందుకు పిటిషనర్ న్యాయవాది అంగీకరిస్తూ.. అవసరమైతే ఆయన 48 గంటల్లోగా భారత్‌కు తిరిగి వస్తారని ధర్మాసనానికి హామీ ఇచ్చారు. ఈనేపథ్యంలోనే 72 గంటల గడువు విధిస్తూ శనివారం తమ వద్దకు విచారణకు రావాలని సిట్ స్పష్టం చేసింది. దీంతో ధర్మాసనానికి హామీ ఇచ్చినట్లుగా శ్రవణ్‌రావు విచారణకు హాజరయ్యారు.

# రుణాలు సకాలంలో చెల్లించాలి



మోత్కూర్ 29మార్చ్ (క్రాంతి న్యూస్)మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో గ్రామాల్లో త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు సంఘం చైర్మన్ పూలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం స్థానిక కార్యాలయంలో జరిగిన సంఘం 57వ సర్వసభ్య సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. నాబార్డు నిధుల నుండి రూ.2 కోట్లతో గోదాం నిర్మాణం చేపట్టాలని జిల్లా బ్యాంకు అధ్యక్షులను కోరామని వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ గోదాం రైతులకు మరింత ఉపయోగపడనుందని అన్నారు. సంఘ సభ్యులు మరణించినప్పుడు వారి కుటుంబాలకు దహన సంస్కారాల కోసం రూ.10,000 అందించేందుకు గత విధానాన్ని కొనసాగించాలని సమావేశంలో తీర్మానించారు. అలాగే, అప్పులు తీసుకున్నవారు తమ అప్పులను వన్ టైమ్ సెటిల్మెంట్ ద్వారా చెల్లించే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పంట రుణాలు తీసుకున్న సభ్యులు సంవత్సరం లోపు వడ్డీ చెల్లించినట్లయితే మూడు శాతం వడ్డీ రాయితీ బ్యాంకు ద్వారా చెల్లించబడుతుందని చెప్పారు. చిరు వ్యాపారులు తీసుకున్న రుణాలకు సంబంధించి ఈఎంఐలు సకాలంలో చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించమని అన్నారు.ఈ సమావేశంలో డైరెక్టర్లు గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, పురుగుల మల్లయ్య, ఆకుల వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి స్వామి, కారుపోతుల ముత్తయ్య, సామ పద్మారెడ్డి, ఋషిపాక సుజాత, బండ పద్మ, జిట్ట లక్ష్మయ్య, సంఘ సీఈవో కె.వరలక్ష్మి, రైతులు రాచకొండ బాలరాజు, లెంకల వేణు, మధుసూదన్రెడ్డి, మల్లం రమేష్, పొన్నబోయిన యాదగిరి, బుగ్గరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో వజ్రోత్సవ వేడుకలు




మోత్కూర్29మార్చ్(క్రాంతిన్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈరోజు 75 సంవత్సరాల వజ్రోత్సవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై. కమలాకర్ రెడ్డి గ్రామంలోని బడిఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ యాదయ్య మాట్లాడుతూ, PMSHRI నిధులు, వాణిఖీ నిధుల సహాయంతో పాఠశాలలో అనేక వసతులు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి ఉత్తమ విద్యను పొందాలని కోరారు.1950లో ప్రారంభమైన ఈ పాఠశాలలో వేలాది మంది విద్యార్థులు అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగారని, వారందరూ ప్రభుత్వ పాఠశాలకు హితంగా సహకారం అందించాలని మాజీ మండల విద్యాశాఖ అధికారి శ్రీ బద్దం యాదిరెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ పబ్బు అరుణ, మాజీ ఎంపీటీసీ అంతటి నరసయ్య, వివిధ మండలాల నుండి వచ్చిన అనేక మంది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, గ్రామ యువత, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.



## తొలి ఉగాది.

పుడమి ఆకు పచ్చని చీర కట్టుకుని...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
ఇంద్రుడు మేఘ మాలికల విల్లులతో
తుంపర, తుంపరులుగా
చినుకుల బాణాలు విడుస్తూ ...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
పండిన కొత్త చింత పులుపు వగరు
మామిడి ఉరింపులు పలుకగా
భిన్నసంస్కృతులకు బహు పునాది వేస్తూ
వచ్చింది తొలి ఉగాది..!
సంస్కృతి సంప్రదాయాలను ఒకటిగా చేసి
చైత్ర మాసపు ఊసులు చెప్తూ గండు
కోయిల తీయని పాటలతో స్వాగతం
సుస్వాగతం పలుకగా
వచ్చింది తొలి ఉగాది..!
పంచభూతాలు దీవించగా...
చావిడలో పంచాంగ శ్రవణాలు
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
తెలుగు లోగిళ్లలోన మామిడితోరణాలు,
షడ్రుచులతో ఉగాదిపచ్చడి...
స్వా గతం సుస్వా గతం తెలుపగా
వచ్చింది తొలి ఉగాది..!
మీకు మీ కుటుంబ సభ్యులకు విశ్వావసు
నామ సంవత్సర
ఉగాది పండుగ శుభాకాంక్షలు 2025



శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్

# ఉగాది, రంజాన్ పండుగల సందర్భంలో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్



మోత్కూర్ 29మార్చ్ (క్రాంతి న్యూస్)మోత్కూరు పట్టణ ప్రజలకు ఓ ముఖ్యమైన సమాచారం. పట్టణ అభివృద్ధిలో భాగంగా ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు, మరియు LRS చెల్లింపులకు సంబంధించి, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయబడిందని మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ తెలిపారు. సాధారణంగా ఉగాది (30.03.2025) మరియు రంజాన్ (31.03.2025) పండుగల సందర్భాల్లో సెలవు దినాలు అయినప్పటికీ, ప్రజలకు అసౌకర్యం కలగకుండా మున్సిపల్ అధికారులు ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ రెండు రోజుల్లో కూడా మున్సిపల్ కార్యాలయంలో పన్నులు, బిల్లులు చెల్లించడానికి అవకాశం ఉంటుందన్నారు.కావున, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను సకాలంలో చెల్లించి, మోత్కూరు పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# ఎస్సి, ఎస్టిలపై కుల వివక్ష చూపిన వారికి చట్టపరమైన చర్యలు



మోత్కూర్ 29మార్చ్(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు (సివిల్ రైడ్ డే) పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ హాజరై, ప్రసంగిస్తూ దళితుల సమస్యలను అర్థం చేసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే, ఎస్సి, ఎస్టిలపై కుల వివక్ష చూపిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ ఎస్ఐ నాగరాజు, పై హెచ్ సి డాక్టర్ హేమంత్, అగ్రికల్చర్ ఆఫీసర్ కీర్తి, ఎస్సి బాలుకల హాస్టల్ వార్డెన్ రాజాలు బాయి, ఆర్ ఐ సుమన్, మున్సిపాలిటీ మేనేజర్ ప్రభాకర్, ఎడ్ల శ్రీకాంత్, కాలనీ వాసులు మర్రి అనిల్, మాజీ ఎంపీటీసీ కురిమిళ్ల ప్రమీల, బోడ శ్రీను, గుంటి ఆనందం తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పౌరహక్కుల ప్రాముఖ్యత, దళితుల సంక్షేమానికి ప్రభుత్వ చర్యలు, చట్ట పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

# మందుల సామేల్ కు మంత్రి పదవి ఇవ్వాలి



మోత్కూర్ 29మార్చ్(క్రాంతి న్యూస్) యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రం నిత్యం జనం మధ్యలో ఉండే వ్యక్తి,తన వయస్సును సైతం లెక్క చేయకుండా ప్రజా సమస్య పరిష్కారానీకై నడుం బిగించి ముందుకు సాగె జన నాయకుడు,పేద ప్రజలకు సేవ చేయాలానే తపనతో రాజకీయలలో అడుగుపెట్టిన తెలంగాణ ఉద్యమకారుడు, రైతు బంధావుడు, ఇప్పటి వరకు తుంగతుర్తి నియోజకవర్గం లో దాదాపు 1400 కోట్లతో అభిరుద్ది పనులు చేసిన జన నాయకుడు సామేలు, మాదిగ సామాజిక వర్గం నుండి వచ్చిన సామేలు, కు మంత్రి పదవి ఇవ్వడం వలన వెనుకబడిన తుంగతుర్తి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభిరుద్ది చేసుకోవడానికి ఒక అవకాశం ఉంటుంది, కావున తుంగతుర్తి ప్రజల కోరిక మేరకు ముఖ్యమంత్రి, ఏనుముల రేవంత్ రెడ్డి, అలోచించి మా తుంగతుర్తి శాసనసభ్యులు, మందుల సామేలు, కి మంత్రి వర్గంలో సముచిత స్థానం కలిపించాలని, రాచకొండ బాలరాజు గౌడ్, మోత్కూర్ మండల ప్రధానకార్యదర్శి, అన్నారు.

# దివ్యాంగునికి చలనపీట అందజేత

గీసుకొండ, 29 మార్చి (క్రాంతిన్యూస్): గీసుకొండ మండల కేంద్రానికి చెందిన కర్ణకంటి బాలరాజు అనే నిరుపేద దివ్యాంగునికి, స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ చైర్మన్ ఆనంద్ సా మానవత్వంతో స్పందించి చలన పీటను ప్రత్యేకంగా తయారు చేయించి అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఆలయ అర్చకులు ప్రదీప్ త్రిపాఠి, ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి పాల్గొన్నారు.



# డీసీసీబీ జిల్లా స్థాయి సాధికార కమిటీ (డి ఎల్ ఈ సి)సమావేశంలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు.



హనుమకొండ 29మార్చి (క్రాంతిన్యూస్): హన్మకొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన జిల్లా స్థాయి సాధికార కమిటీ (డి ఎల్ ఈ సి)సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు. డిసిసిబి స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై, సంఘాల అంతర్గత సమస్యల పరిష్కారంపై, ప్రభుత్వ జివో 44 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. హన్మకొండ డిసిఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజీవరెడ్డి చైర్మన్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిఓ నీరజ, హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి, జనగాం డిసిఓ రాజేందర్ రెడ్డి, ములుగు డిసిఓ సర్ధార్ సింగ్, సీఈఓ వజీర్ సుల్తాన్, జిఎం ఉష శ్రీ, డైరెక్టర్ జగన్ మోహన్ రావు, డిజిఎం అశోక్, మహబూబాద్ ఏఆర్ సయ్యద్ గౌస్, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటనికి పాలాభిషేకం చేసిన గిరిజన నాయకులు



మెదక్, 29 మార్చి (క్రాంతిన్యూస్): తెలంగాణ అసెంబ్లీలో శుక్రవారం బంజారాలకు బోర్ బోలి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చుటకు ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకు గిరిజన నాయకులు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన మంత్రులకు గిరిజన ఎంఎల్ఏ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు అశోక్ నాయక్ మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించినందుకు గాను రాష్ట్రంలోని బంజారా సోదరులు అంతా తమరికి రుణపడి ఉంటారని ఈ సందర్భంగా అన్నారు, అదేవిధంగా రాష్ట్ర నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ ప్రత్యేక చొరువతో గిరిజన తాండలు అభివద్ధి పథంలో ముందుకు వెళ్తున్నాయని వారి సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అశోక్ నాయక్, లంబాడ హక్కుల పోరాట సమితి గోపాల్ నాయక్, కాంగ్రెస్ యువ నాయకులు మెదక్ మండల ఎస్టీసెల్ అధ్యక్షులు రమేష్ నాయక్, రమేష్ నాయక్ బాలు నాయక్ గణేష్ నాయక్, రఘునాయక్, ప్రేమ్ నాయక్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రామచంద్రనాయక్ చిత్రపటానికి పాలాభిషేకం

**గోరు గోలి భాషను గుర్తించినందుకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపిన ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్**



నరసింహుల పేట 29 మార్చి (క్రాంతిన్యూస్): తెలంగాణ శాసనసభలో గురువారం గిరిజన బంజారా గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చి బిల్లును ఆమోదం తెలిపి వారి భాషకు గుర్తింపు లభించే విధంగా కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దస్రు నాయక్. సీఎం రేవంత్ రెడ్డి డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గిరిజన, బంజారాల భాష గోర్ బోలికి రాజ్యాంగంలో చేర్చి ప్రాముఖ్యత కల్పించాలని డిమాండ్ చేస్తున్న కూడా ఎవరు పట్టించుకోలేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా కృషి చేసి గిరిజన బంజారాల పక్షాన నిలబడి గోర్ బోలీ భాషను రాజ్యాంగంలో 8వ షెడ్యూల్ లో చేర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం కూడా ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని గిరిజనులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి రమేష్. మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్. ఎస్టీ సెల్ నాయకులు దేవీలాల్. రాజేందర్. జిల్లా నాయకులు చిర్ర సతీష్. తోపాటు తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు

## ఉగాది శుభాకాంక్షలు - మాజీ ఎం.పీ నామ.



ఖమ్మం,29 మార్చి (క్రాంతిన్యూస్): ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, మాజీ ఎం.పీ నామ నాగేశ్వరరావు ఉగాది పర్వదినం సందర్భంగా శనివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, మరోసారి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

క్రాంతి KR TV
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

## తాళ్లూరులోతెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం





దర్శి 29 ,మార్చి,(క్రాంతిన్యూస్): సందర్భంగా దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తాళ్లూరు మండలం, తాళ్లూరు టౌన్ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి కేక్ కట్ చేసి... టిడిపి సభ్యత్వ కార్డులు.. పంపిణీ చేసారు. లక్ష్మీ మాట్లాడుతూ 43సంవత్సరాల క్రితం బడుగు బలహీన వర్గాల కోసం నందమూరి తారక రామారావు గారు పార్టీని ఏర్పాటుచేసి అప్పటినుండి ఇప్పటివరకు బడుగు బలహీన వర్గాలకు తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నో అభివృద్ధి పథకాలు ఇవ్వడం జరిగింది అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి మరియు వివిధ హెూదాలో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిటి ఇన్చార్జీలు, బూత్ ఇంచార్జీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


## పాస్టర్ ప్రవీణ్ పగడాల కేసు..ద

## విజయవాడలో ఆ 3 గంటలు ఏం జరిగింది..?

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతదేహం రాజమండ్రి శివారు ప్రాంతంలో రోడ్డు పక్కన కనిపించిన సంగతి తెలిసిందే. అయితే పాస్టర్ ప్రవీణ్ మృతిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయమై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై ఐజీ అశోక్ కుమార్ కీలక విషయాలు వెల్లడించారు. శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించిన ఆయన.. ఘటన జరిగిన రోజు పరిణామాలను వివరించారు.

ఐజీ అశోక్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం.. పాస్టర్ ప్రవీణ్ పగడాల హైదరాబాద్ నుంచి మార్చి 24వ తేదీ ఉదయం 11 గంటలకు బయలుదేరారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి చౌటుప్పల్ టోల్ గేట్ వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత విజయవాడకు చేరుకున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల.. విజయవాడలో 3 నుంచి 4 గంటల పాటు ఉన్నారని ఏలూరు ఐజీ తెలిపారు. ఈ నేపథ్యంలో విజయవాడలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ఎవరిని కలిశారు? ఏం చేశారు? అనే దానిపై దర్యాప్తు జరుపుతున్నట్లు ఐజీ అశోక్ కుమార్ వివరించారు. కొంతమూరు పెట్రోల్ బంక్ వద్దకు రాత్రి 11 గంటల 40 నిమిషాలకు చేరుకున్నట్లు ఐజీ తెలిపారు.

మరోవైపు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏపీ పోలీసులు.. మొత్తం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హైదరాబాద్ నంచి రాజమండ్రి వరకు ప్రయాణించిన 15 గంటల సీసీ ఫుటేజ్‌ను సేకరించి పరిశీలిస్తున్నారు. ఈ సమయంలో ఆయన ఎవరిని కలిశారనే దానిపై ఆరా తీస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ కేసులో ఫోరెన్సిక్, పెథాలజీ సహకారం కూడా తీసుకుంటున్నారు. సీసీ కెమెరా ఫుటేజ్, మొబైల్ డేటా సైతం సేకరిస్తున్నారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఐజీ అశోక్‌కుమార్ హెచ్చరించారు. సీఎం చంద్రబాబు, డీజీపీలు ఈ కేసుపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నారని తెలిపారు. మరోవైపు పాస్టర్ ప్రవీణ్ పగడాల టోల్ ప్లాజాల వద్ద ఉన్న సీసీ ఫుటేజ్‌లను పోలీసులు విడుదల చేశారు.



# ఉగాది పండుగ వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## రూ.600 కోట్లు విడుదల..



మౌలిక వసతుల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రహదారులకు మహర్దశ పట్టనుంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా పలు రహదారుల నిర్మాణానికి ఏపీ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పలు రహదారుల మరమ్మత్తుల కోసం రూ.600 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో రాష్ట్ర, జిల్లా రహదారులకు మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. మొత్తం 225 రోడ్ల పనుల కోసం ఏపీ ప్రభుత్వం రూ.600 కోట్లు విడుదల చేసింది. దీనికి సంబంధించిన జీవో జారీ అయ్యింది. ప్రాధాన్యతా క్రమంలో రోడ్లు, భవనాలశాఖ.. పనులు చేపట్టనుంది.

మరోవైపు రాష్ట్రంలో రోడ్లు సక్రమంగా లేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. గతంలో రోడ్ల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వకపోవటంతో గోతుల పడిన రోడ్డుల్లోనే ప్రజలు ప్రయాణాలు చేయాల్సి వచ్చేది. దీంతో చాలా చోట్ల ప్రమాదాలు జరిగిన ఘటనలు కూడా ఉన్నాయి. దీనికి తోడు వెన్ను నొప్పులు, ఇతరత్రా నొప్పులతో వాహనదారులు ఇబ్బంది పడాల్సి వచ్చేది. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులు ఓ వైపు జోరుగా సాగుతున్నాయి. మరోవైపు రాష్ట్ర రహదారుల నిర్మాణంపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే.. రహదారుల మరమ్మత్తుల కోసం నిధులు విడుదల చేసింది.

మరోవైపు ఉగాది కానుకగా గ్రామీణ అనుసంధాన రహదారుల నిర్మాణం చేపట్టాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. పల్లె పండుగ కార్యక్రమాల్లో భాగంగా నాబార్డు నిధులు రూ. 557.22 కోట్లతో, మొత్తం 402 రహదారి పనులు చేపట్టాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశించారు. గ్రామాలు, మండలాల అనుసంధాన రోడ్లు ఈ నిధులతో పూర్తి చేయనున్నారు. రాష్ట్రం మొత్తం మీద 1202.66 కిలోమీటర్ల మేరకు గ్రామీణ అనుసంధాన రోడ్లను పునర్నించనున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఈ పనులను చేపడుతోంది. ఈ పనులను పూర్తి నాణ్యతతో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పల్లెల్లో అభివృద్ధి పనుల పండుగ నిరంతరం కొనసాగేలా, గ్రామాల రూపురేఖలు మార్చేలా పనులు కొనసాగాలని స్పష్టం చేశారు.

# పొలంలో ప్రత్యక్షమైన గిరి నాగు..

## అంత పొడవా, వీడియో చూస్తేనే గుండె ఆగిపోయేలా ఉందే

ఆంధ్రప్రదేశ్‌లో ఓ పెద్ద పాము సంచారం కలకలం రేపింది. అనకాపల్లి జిల్లా దేవరాపల్లిలోని పంట పొలాల్లో 15 అడుగుల భారీ గిరినాగు ప్రత్యక్షమైంది. పొలాల్లో పాము కనిపించడంతో అక్కడే ఉన్న కుక్కలు గట్టిగా అరుస్తూ పామును వెంబడించాయి. రైతులకు ఏం జరుగుతుందో అర్థంకాలేదు.. అసలు కుక్కలు అంతగా ఎందుకు అరుస్తున్నాయా అనుకుంటూ అటు వైపువెళ్లి చూశారు. అక్కడ 15 అడుగుల భారీ గిరినాగు కనిపించింది. రైతులు, స్థానికులు గిరినాగును తరిమే ప్రయత్నం చేయగా.. అది మనుషుల్ని చూడగానే ఒక్కసారిగా వారి మీదకు కోపంతో కాటు వేస్తున్నట్లు ఎగిరి దాడికి ప్రయత్నించింది.

కింగ్ కోబ్రా దెబ్బకు రైతులు భయంతో కేకలు వేస్తూ దూరంగా పరుగులు తీశారు. ఆ వెంటనే ఆ పాము చెట్ల మధ్యలో నుంచి వెళ్లిపోయింది. అయినా సరే రైతులు ఆందోళనలో ఉన్నారు.. మళ్లీ ఆ గిరినాగు వెనక్కు వస్తుందేమోననే భయంలో ఉన్నారు. వారు గిరినాగు సంచారంపై అటవీశాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. అయితే గిరినాగు పొలాల్లోకి వచ్చిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ పాము చూస్తుంటే భయంకరంగా ఉంది.. చూస్తేనే గుండె ఆగేలా ఉంది. ఈ భారీ పాముల్ని గిరినాగు, కింగ్ కోబ్రా అని పిలుస్తుంటారు.

ఉత్తరాంధ్ర, తూర్పు గోదావరి జిల్లాల్లోని మారుమూల ప్రాంతాల్లో ఇటీవల గిరి నాగులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పామాయిల్ తోటల్లో ఎక్కువగా తిరుగుతుంటాయంటున్నారు. గతవారం మాడుగుల - సాగరం రోడ్డులోని తాచేరు వంతెనపై 12 అడుగుల గిరినాగు కలకలం రేపింది. ఆ రోడ్డులో వెళ్లే వాహనదారులు, స్థానికులు పామును చూసి భయంతో వణికిపోయారు. వెంటనే స్నేక్ క్యాచర్‌ను పిలిపించారు.. ఈలోపు గిరినాగు సమీపంలో ఉన్న పామాయిల్ తోటలోకి వెళ్లింది. వారు కూడా ఆ పాము వెళ్లిన దారిలో వెతుక్కుంటూ వెళ్లగా తోటలో ఓ చెట్టును చుట్టుకుని కనిపించింది. వీరు అక్కడికి వెళ్లడంతో అలికిడికి పడగ విప్పి బుసలు కొడుతూ మీదకు వచ్చింది.. వెంకటేష్ చాకచక్యంగా పామును పట్టుకుని పాడేరు మండలం వంట్లమామిడి దగ్గర అటవీ ప్రాంతంలో దీన్ని వదిలి పెట్టారు.



# తిరుపతిలో దారుణ ఘటన..

## ఏకంగా ఐదుగురిని..!

తిరుపతిలో ఓ కిడ్నాప్ కలకలం రేపుతోంది. బాధితుడు చెప్తున్న వివరాల ప్రకారం.. ఐదుమంది సభ్యులతో కూడిన కుటుంబాన్ని కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. తిరుపతిలోని జీవకోన ప్రాంతంలో నివశించే రాజేష్ అనే అతన్ని, అతని కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం కొంతమంది దుండగులు కిడ్నాప్ చేశారు. రాజేష్ కుటుంబ సభ్యులను బెదిరించి కోటి రూపాయల డబ్బును దుండగులు డిమాండ్ చేశారు. అయితే తమ వద్ద అంత డబ్బు లేదని.. చిత్తూరులో ఉన్న తమ బంధువుల దగ్గరికి వెళ్తే ఇస్తారని చెప్పడంతో దుండగులు రాజేష్ కుటుంబాన్ని కారులో చిత్తూరుకు తీసుకెళ్లేందుకు బయల్దేరారు. అయితే మార్గమధ్యంలో రాజేష్ వారి నుంచి తప్పించుకున్నాడు. ఐతే పల్లె వద్దకు రాగానే దుండగుల నుంచి తప్పించుకుని కారులో నుంచి రాజేష్ కిందకు దూకేశాడు. దీంతో అతనికి గాయాలయ్యాయి.

ఇక రోడ్డుపై గాయాలతో పడి ఉన్న రాజేష్‌ను గమనించిన స్థానికులు.. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు.. రాజేష్‌ను ఆస్పత్రికి తరలించారు. ఏం జరిగిందనే దానిపై రాజేష్‌ను ఆరా తీయగా.. ఈ సంగతిని చెప్పారు. తన కుటుంబాన్ని కిడ్నాప్ చేశారని, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని, తాను తప్పించుకున్నట్లు పోలీసులకు చెప్పారు. అనంతరం.. పోలీసులు గాయపడిన రాజేష్‌ను తిరుపతి రుయా హస్పిటల్‌కు తరలించారు. రాజేష్ కుటుంబం కోసం గాలిస్తున్నారు. అయితే ఈ ఘటనపై పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

### తల్లితో అన్నకు గొడవ.. కోపంతో హత్య చేసిన తమ్ముడు

మరోవైపు తిరుపతి జిల్లా నాయుడుపేటలో దారుణం చోటుచేసుకుంది. సొంత తమ్ముడు కోపంతో అన్నను హత్యచేశాడు. కాపులూరు పంచాయతీ దరఖాస్తుకండ్రిగ గిరిజన కాలనీలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుపాకుల వెంకటరమణయ్య, బాబు అన్నదమ్ములు. వీరి మధ్య కొంతకాలంగా గొడవలు ఉన్నాయి. అయితే వెంకటరమణయ్య ఎప్పుడూ తల్లితో తగువు పడేవాడు. శుక్రవారం రాత్రి కూడా కత్తి తీసుకుని తల్లితో గొడవపడ్డాడు. ఈ సమయంలో తమ్ముడు బాబు జోక్యం చేసుకున్నాడు. అయితే ఇద్దరూ మద్యం మత్తులో ఉండటంతో మాటా మాటా పెరిగింది. ఈ క్రమంలోనే వెంకటరమణయ్య చేతిలోని కత్తి తీసుకుని బాబు.. అతని గొంతులో పొడిచాడు. దీంతో వెంకటరమణయ్య ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు,



## బాల్య స్నేహితుని అంత్యక్రియలకు రూ25,000 ల ఆర్థికసహాయం అందజేసిన పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ

గీసుకొండ:29 మార్చి (క్రాంతిన్యూస్): గీసుకొండ మండల కేంద్రానికి చెందిన వీరగొని కుమారస్వామి అనే సీనియర్ సిటిజన్ అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు. కాగా అతని అంత్యక్రియల సహాయార్థం,తన బాల్య స్నేహితుడు, రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ మేనేజర్ పెగళ్ళపాటి లక్ష్మీనారాయణ, స్నేహబంధంతో రూ25,000/-ల నగదుసాయం పంపగా, అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో సోషల్ సర్వీస్ టీం సభ్యులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ, కత్తి వెంకటేశ్వర్లు, మహ్మద్ సోనీ, నర్సెట్టి శ్రీనివాస్ మరియు స్థానిక పెద్దలు వీరగొని నగేష్, పొగాకు బిక్షపతి, వీరగొని పరశురాములు, దొనికెల రాములు,బండారు వెంకటేశ్వర్లు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పరకాల పట్టణ కేంద్రాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుత

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల:29 మార్చి (క్రాంతిన్యూస్) పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను టాస్క్ (TASK) అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సందర్శించారు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాలలోని తరగతి గదులను పరిశీలించారు. కళాశాల ప్రాంగణాన్ని సుందరీ కరణ చేసి ఎడ్యుకేషన్ హబ్ గా మారుస్తానని అన్నారు. ఉన్నత సాంకేతిక విద్యను అందించడమే కాకుండా, ఉపాధి అవకాశాలు పెంపొందే దిశగా ట్రైనింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతీ & యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను స్థానిక నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంకు సుందరీకరణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పరకాల పట్టణ కేంద్రనకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైనదని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, ప్లేస్మెంట్స్ మరియు ట్రైనింగ్ హెడ్ ప్రదీప్ రెడ్డి, రీజినల్ సెంటర్ హెడ్ సవీన్ రెడ్డి, హనుమకొండ ఇండస్ట్రీస్ జీఎం నవీన్, ఆర్డీవో నారాయణ, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు: ఎంపీ రవిచంద్ర



వరంగల్ 29 మార్చి (క్రాంతిన్యూస్): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శ్రీక్రోధినామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న స్థిరపడిన తెలుగువారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి, వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రోజున షడ్రుచులు పులుపు, చేదు, తీపి, కారం, ఉప్పు, ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు. తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒకవరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఈపర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, పంచాగ శ్రవణం, కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు. శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగువారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



ఇనుగుర్తి,29 మార్చి (క్రాంతిన్యూస్): ఇనుగుర్తి మండల కేంద్రంలోని మస్జిద్ ఏ-అక్సా లో రంజాన్ మాసం సందర్భంగా శనివారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందును మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ సూచన మేరకు మండల కాంగ్రెస్ నాయకులు తాజుద్దీన్ ఖాన్, జాటోత్ రాంజీ నాయక్, కొట్టం మహేందర్, కొట్టం చరణ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మొలిసాబ్ అబ్దుల్ రెహమాన్, నాయిబ్ సదర్ అమీర్, యాకూబ్ పాషా, సలీం, ముస్లిం సోదరులు, ఇతరులు పాల్గొన్నారు.

## మిత్రురాలికి ఆర్థిక సహాయం

సంగెం, 29 మార్చి (క్రాంతిన్యూస్): సంగెం మండలం మొండ్రాయి గ్రామానికి చెందిన కవిత తల్లి ముదురుకోల ఉపేంద్ర ఇటీవల మృతి చెందింది. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2002-2003 పదో తరగతి బ్యాచ్ మిత్రులు తమ వంతుగా మిత్రురాలికి అండగా నిలవాలని సేకరించిన 8,500 రూపాయలను కవితకి శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి నాగరాజు, మాజోజు పూర్ణిమాచారి, దాసరి రవి, దామెరుప్పుల క్రిష్ణ, బాల్లె సరిత, లక్క అనిత, సలేంద్ర పుణ్యవతి, లోకాటి సునిత, తదితరులు పాల్గొన్నారు.



## కొయ్యల శ్రావణ్ మరణ వార్త చాలా బాధాకరం

### ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నమ్మిండ్ల క్లైమెంట్



గీసుకొండ,29మార్చి (క్రాంతిన్యూస్)15వ డివిజన్ గొర్రె కుంట గ్రామ యువకుడు క్రీ.శే. కొయ్యల శ్రావణ్ తేజ్ మరణాన్ని చింతిస్తూ వారి యొక్క భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నమ్మిండ్ల క్లైమెంట్ వీలీన గ్రామాలు అధ్యక్షులు లాదళ్ల చిన్ని, గుడిపాక సంజీవ, లాదల్లా నవీన్, జన్ను నరసయ్య, కట్కూరి సారయ్య, లాథల్ల సంపత్, ఎలగొండ ప్రవీణ్, గాజు శ్రీను, సిలువేరు రవి, కొయ్యాల డేపోరా, నమిడ్ల మైకేల్, అరూరి వినీయ్ తదితరులు పాల్గొన్నారు

## ముస్లింలకు రంజాన్ పవిత్రమైన మాసం.. ముస్లిం ప్రజలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు



నరసింహుల పేట 29 మార్చి (క్రాంతిన్యూస్): ముస్లింలకు రంజాన్ పవిత్రమైన మాసం.. ముస్లిం ప్రజలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు విందుకు హాజరైన తహసిల్దారులు, సిహెచ్ నాగరాజు. ఎంపీటీవో కిన్నెర యాకయ్య. స్థానిక ఎస్సై మాలోత్ సురేష్. ముస్లిం పెద్దలు, తదితరులు ముస్లింలకు రంజాన్ మాసం అతి పవిత్రమైనదని నరసింహుల పేట మండల కేంద్రంలోని మసీదులో రాష్ట్ర ప్రభుత్వం. శనివారం సాయంత్రం మండల ముస్లిం ప్రజల కోసం ప్రభుత్వం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసింది. స్థానిక తాసిల్దార్ నాగరాజు నేతృత్వంలో జరిగిన ఇఫ్తార్ విందుకు, అన్ని గ్రామాల నుంచి ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు దోహదపడుతాయని తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలకు ప్రభుత్వం ఇఫ్తార్ విందు అధికారికంగా ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి అధికారులు ప్రజాప్రతినిధులు తో పాటు తదితరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ఎండి మహబూబ్ ఖాన్. ఇమ్రాన్. రఫీ. ఇంతేహాస్. కాజా మైనుద్దీన్. మొలిసాబ్.. నయీముద్దీన్. ఇసహాక్. ఎండి కాజా మియా. కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అధికారులతో పాటు తదితరులు పాల్గొన్నారు



## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండ ఎగరవేసిన వరంగల్ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు గూడ సంపత్ రెడ్డి



గీసుకొండ:29 మార్చి (క్రాంతిన్యూస్): తెలుగుదేశం పార్టీ (టీడీపీ) 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, గీసుకొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యుడు గూడ సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) స్థాపించారు. తెలుగు వారి ఆత్మగౌరవం అనే నినాదంతో ఈ పార్టీని స్థాపించారు. స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిందని. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు వంటి బలమైన నాయకుల నాయకత్వంలో అనేకసార్లు అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అనేక పథకాలు మరియు కార్యక్రమాలు చేపట్టింది. రాష్ట్ర అభివృద్ధిలో, సాంకేతిక పరిజ్ఞానంను అభివృద్ధి పరచడంలో ఈ పార్టీ పాత్ర చాల గొప్పది.పలు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత తెలంగాణలో తెలుగుదేశం పార్టీలో ఉన్న పెద్ద నాయకులందరూ ఇతర పార్టీలోకి వెళ్లిపోయారు కానీ తెలంగాణలో ఇప్పటికీ గ్రామాలలో కొంత క్యాడర్ టిడిపిలోనే కొనసాగుతుండడం విశేషం. ఈ కార్యక్రమంలో తాటి సాంబశివరావు, సాంబరెడ్డి, పెండ్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిడిగొండలో నేషనల్ హైవే పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

### పలు సమస్యలపై కలెక్టరేట్ ఏవో మన్సూరి కి వినతిపత్రం అందజేసిన సిపిఎం నేతలు



రఘునాథపల్లి మర్చి 29(క్రాంతిన్యూస్): నిడిగొండ వద్ద నేషనల్ హైవే పై అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ప్రమాదాలకు గురి కాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధి బృందం వివిధ ప్రజా సమస్యలపై కలెక్టరేట్ ఏవో మన్సూరి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ సంబంధించిన అధికారులు నిర్లక్ష్య ధోరణి అనాలోచిత నిర్ణయం ప్రణాళిక బద్ధంగా అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడం వలన నిడిగొండ వద్ద యూటర్న్ మీదుగా వెళ్లే గ్రామాల వాహనదారులు ప్రజలు తరచు ప్రమాదాలకు గురై ఇప్పటికే 15 మంది మృత్యువాత పడ్డారని వారికి సంబంధించిన వివరాలతో అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు.ప్రమాదాల నివారణకు అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇదే హైవే రోడ్డు పక్కన పాత బావి ఉన్నది ఈ బావిని పూడ్చివేయక పోవడం కూడా నేషనల్ హైవే వారికి సంబంధించిన నిర్లక్ష్యమే కనపడుతుందని అన్నారు.ఈ పాత బావి సంబంధించిన రైతు పెసరు యాదగిరి కి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో ఆ బావిని పూడ్చివేయకుండా రైతు అడ్డుకుంటున్నారని వెంటనే రైతుకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఆ బావిని కూడా వెంటనే పూడ్చివేయాలని అన్నారు. నిడిగొండ గ్రామంలో సర్వేనెంబర్ 666 లో ప్రభుత్వ భూమి అక్రమనకు గురైతున్నట్లు స్థానికుల ద్వారా తెలిసిందని అక్రమనకు గురికాకుండా వెంటనే హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రధానమైన ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో స్థానిక మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు వెంటనే ఈ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ప్రజలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేపడుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గంగాపురం మహేందర్,పార్టీ మండల గ్రామ నాయకులు నామాల యాదగిరి, వంగాల ఎల్లేష్, పెసరు యాదగిరి, గోపగోని వెంకటేశ్వర్లు, బండారు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి.



హనుమకొండ 29 మార్చి (క్రాంతిన్యూస్): హనుమకొండ జిల్లా వేలేరు మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.రంజాన్ మసాన్ని పురస్కరించుకొని వేలేరు మండల కేంద్రంలోని లోని జామే మజీద్ లో ధర్మసాగర్,వేలేరు మండలాల ముస్లిం సోదరులకు ప్రభుత్వ పక్షాన అధికారికంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నియోజకవర్గ రాష్టం లోని ముస్లిం సోదరులకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకొనే గొప్ప పండుగ రంజాన్ పండుగ అని తెలిపారు. ముస్లిం సోదరులు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ప్రతీ ఒక్కరి కోరికలు నెరవేరాలని అల్లాను ప్రార్థించారు. రాష్టంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లకు పెద్ద పీట వేస్తోందని అన్నారు.రంజాన్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గంలో అధికారికంగా ఇఫ్తార్ విందులు నిర్వహిస్తోందని, అందులో భాగంగానే నేడు ధర్మసాగర్,వేలేరు మండలాల ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గం లోని అర్హులైన నిరుపేద ముస్లింలకు ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారి కష్టసుఖలలో పాలుపంచుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.



# అధిక బరువు వేగంగా తగ్గాలని చూస్తున్నారా..?

హెల్త్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): అధికంగా బరువు పెరిగేందుకు అనేక కారణాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. వేళ తప్పించి భోజనం చేయడం, అతిగా తినడం, శీతల పానీయాలను అధికంగా తాగడం, మద్యం సేవించడం, వ్యాయామం చేయకపోవడం, ఒత్తిడి.. వంటి అనేక అంశాలు అధికంగా బరువు పెరిగేలా చేస్తాయి. థైరాయిడ్ వల్ల కూడా కొందరు బరువు పెరుగుతుంటారు. అయితే బరువు పెరిగిన వారు దాన్ని తగ్గించుకునేందుకు నానా యాతన పడుతుంటారు. ఈ క్రమంలోనే అధికంగా బరువు ఉన్నవారు రోజూ వ్యాయామం చేయడంతోపాటు సరైన డైట్‌ను పాటించాలి. ముఖ్యంగా కొన్ని రకాల డ్రింక్స్‌ను రోజూ తీసుకోవడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇక ఆ డ్రింక్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

నిమ్మరసం..

అధిక బరువును తగ్గించడంలో నిమ్మరసం అద్భుతంగా పనిచేస్తుంది. అలాగే నిమ్మజాతికి చెందిన నారింజ, సంత్రా వంటి పండ్లను కూడా తినవచ్చు. ఇవి కూడా అధిక బరువును తగ్గించేందుకు దోహదం చేస్తాయి. ఈ పండ్లలో పీచు అధికంగా ఉంటుంది. అలాగే అనేక పోషకాలు ఉంటాయి. కార్బొహైడ్రేట్లు స్వల్ప మోతాదులో ఉంటాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి పోషకాలను అందిస్తాయి. రోజూ ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త నిమ్మరసం, తేనె కలిపి తాగవచ్చు. లేదా ఒక నారింజ పండును తినవచ్చు. ఇలా చేస్తుంటే కచ్చితంగా బరువు తగ్గుతారు. కాఫీ కూడా అధిక బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. అయితే కాఫీలో పాలు కలిపి తాగకూడదు. బ్లాక్ కాఫీ తాగాలి. ఇది మెటబాలిజంను పెంచుతుంది. రోజుకు 2 కప్పుల బ్లాక్ కాఫీని సేవిస్తుంటే సులభంగా క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరిగి అధిక బరువు తగ్గుతారు.

గ్రీన్ టీ..

యాపిల్ సైడర్ వెనిగర్ అనేక పోషకాలను కలిగి ఉంటుంది. బరువును తగ్గించేందుకు ఇది సహాయం చేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్, ఒక టీస్పూన్ తేనె కలిపి రాత్రి నిద్రకు ముందు సేవించాలి. అసిడిటీ ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తాగకూడదు. దీన్ని రాత్రి పూట తాగితే కొవ్వు



కరుగుతుంది. బరువు సులభంగా తగ్గుతారు. గ్రీన్ టీలోనూ అనేక పోషకాలు ఉంటాయి .ఇవి శరీర మెటబాలిజంను పెంచి క్యాలరీలు కరిగేలా చేస్తాయి. గ్రీన్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ. ఇవి శరీరంలో అధికంగా ఉండే కొవ్వును కరిగిస్తాయి. రోజుకు 2 కప్పుల గ్రీన్ టీని సేవిస్తుంటే బరువు సులభంగా తగ్గుతారు. గ్రీన్ టీని తాగడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

తేనె..

తేనె ప్రకృతి మనకు అందించిన సహజ సిద్ధమైన పదార్థం. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనె కలిపి ఉదయం పరగడుపునే తాగాలి. రోజూ ఇలా తాగుతుంటే కొన్ని రోజుల్లోనే తప్పకుండా మార్పు కనిపిస్తుంది. బరువు తగ్గి సన్నగా నాజూగ్గా తయారవుతారు. రోజూ ఒక యాపిల్ పండును తినడం వల్ల డాక్టర్ వద్దకు వెళ్లాల్సిన అవసరమే రాదన్న సామెత అందరికీ తెలిసిందే. యాపిల్ పండులో మన శరీరానికి అవసరం అయ్యే పోషకాలు దాదాపుగా అన్నీ ఉంటాయి. అందుకనే ఆ విధంగా చెబుతుంటారు. అయితే రోజూ ఒక యాపిల్‌ను తింటే బరువు తగ్గుతారు. యాపిల్‌ను ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తినాలి. మీరు రోజూ తినే బ్రేక్ ఫాస్ట్‌ను కాస్త తగ్గించి అందుకు బదులుగా ఒక యాపిల్‌ను తినండి. బరువును తగ్గించడంలో యాపిల్ సమర్థవంతంగా పనిచేస్తుంది. దీంతో రక్త సరఫరా సైతం మెరుగు పడుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రోజూ యాపిల్ పండును తినేందుకు టైమ్ లేని వారు దాన్ని జ్యూస్ పట్టి తాగవచ్చు. ఇలా చేసినా మేలు జరుగుతుంది. ఇలా పలు డ్రింక్స్ బరువును తగ్గించేందుకు అద్భుతంగా పనిచేస్తాయి.

# ఈ ఆహారాలు నాచురల్ పెయిన్ కిల్లర్స్ ..

హెల్త్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): ఏదైనా చిన్న అనారోగ్య సమస్య వచ్చిందంటే చాలు.. చాలా మంది మెడికల్ షాపుకు వెళ్లి మెడిసిన్‌ను కొనుగోలు చేసి డాక్టర్ సహాయం లేకుండానే మందులను వాడుతారు. అయితే ఇలా చేయడం వల్ల అప్పటికప్పుడు ప్రయోజనం కలిగినా వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఇలా స్వయంగా మందులను వాడడం అసలు మంచిది కాదు. దీర్ఘకాలంలో ఇది తీవ్ర అనారోగ్య సమస్యలను కలగజేస్తుంది. అయితే చాలా మందికి వచ్చే నొప్పులకు గాను పెయిన్ కిల్లర్లను ఎక్కువగా వాడుతుంటారు. ఇవి దీర్ఘకాలంలో కిడ్నీలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. కిడ్నీలు డ్యామేజ్ అయ్యేలా చేస్తాయి. కనుక పెయిన్ కిల్లర్లను డాక్టర్ సలహా లేకుండా వాడకూడదు. అయితే మనకు మన ఇంట్లో లభించే కొన్ని పదార్థాలే సహజ సిద్ధమైన పెయిన్ కిల్లర్లుగా పనిచేస్తాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పెరుగు..

పెరుగులో లాక్టోబాసిల్లస్ అసిడోఫిలస్, లాక్టోకోకస్ లాక్టిస్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. ఇది మంచి బ్యాక్టీరియా. మన శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా కడుపు నొప్పి ఉన్నవారు పెరుగును తింటే ఈ బ్యాక్టీరియా జీర్ణాశయంలో వృద్ధి చెందుతుంది. దీంతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఉన్నా కూడా పెరుగును తింటే విముక్తి లభిస్తుంది. పెరుగును ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఇది నాచురల్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది. ఏదైనా హెర్బల్ టీని సేవిస్తున్నా కూడా నాచురల్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది. గ్రీన్ టీ ఇదే జాబితాకు చెందుతుంది.

గ్రీన్ టీ..

గ్రీన్ టీలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి నొప్పులు తగ్గేలా చేస్తాయి. కాబట్టి మీకు ఏదైనా నొప్పి ఉంటే గ్రీన్ టీని తాగడం అలవాటు చేసుకోండి. అలాగే చెర్రీ పండ్లు కూడా నొప్పిని తగ్గించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారు చెర్రీ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. రాత్రి పూట



చెర్రీ పండ్లను తింటే చక్కగా నిద్ర పట్టడమే కాదు, నొప్పులు కూడా తగ్గిపోతాయి. అదేవిధంగా రోజూ మనం వంటల్లో వాడే పసుపు కూడా నొప్పులను తగ్గిస్తుంది. దీంట్లోనూ యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. రాత్రి పూట పాలలో పసుపు కలిపి తాగుతుంటే ఎలాంటి నొప్పి నుంచి అయినా సరే రిలీఫ్ లభిస్తుంది. పసుపు సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది.

చేపలు..

కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు అల్లం రసం సేవిస్తుంటే ఎంతో మేలు జరుగుతుంది. రోజూ ఉదయం, సాయంత్రం భోజనానికి ముందు 1 టీస్పూన్ అల్లం రసం తాగుతుండాలి. అల్లంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పుల నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. అల్లం రసం తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం కూడా మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. అలాగే చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తాయి. చేపలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే నొప్పులు తగ్గిపోతాయి. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎముకలకు బలాన్ని ఇస్తాయి. దీంతో మెడ, వెన్ను నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇలా ఆయా ఆహారాలను తీసుకుంటే భిన్న రకాల నొప్పులను తగ్గించుకోవచ్చు. దీంతో పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లను వాడాల్సిన అవసరం ఉండదు.


# పచ్చి అరటికాయ ప్రయోజనాలు తెలుసా

హెల్త్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): పచ్చి అరటిపండ్లు ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. దీని గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఇవి తేలికగా జీర్ణం అవుతాయి. ఇందులో ఫైబర్, పొటాషియం, ఇతర ముఖ్యమైన పోషకాలతో సమృద్ధిగా ఉండే ఆరోగ్యకరమైన పండ్లలో ఒకటి. బరువు తగ్గడానికి పచ్చి అరటికాయ ఎంతగానో సహాయపడతాయి. ఇందులో ఉండే రెసిస్టెంట్ స్టార్చ్, పెక్టిన్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. ఇది మీకు ఆకలిగా అనిపించకుండా చేస్తుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. తద్వారా బరువు తగ్గడంలో మీకు సహాయపడుతుంది

పచ్చి అరకటి కాయతో బరువు తగ్గడమే కాకుండా, గుండెకు కూడా చాలా మేలు చేస్తుంది. ఇందులో అనేక హృదయ, ఆరోగ్యకరమైన పోషకాలు కనిపిస్తాయి, ఇవి మీ హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇది సహజ వాసోడైలేటర్లను కలిగి ఉంటుంది మరియు పొటాషియం యొక్క గొప్ప మూలం, ఇది హృదయ స్పందన రేటును కొనసాగిస్తూ రక్తపోటును నియంత్రిస్తుంది.

పచ్చి అరటికాయలో ఎక్కువ మొత్తంలో విటమిన్ సి ఉంటుంది. ఇది వివిధ రకాల ఇన్ఫెక్షన్లు, దీర్ఘకాలిక వ్యాధులను నివారించడంలో సహాయపడే ప్రభావవంతమైన యాంటీఆక్సిడెంట్. అంతేకాకుండా, దీన్ని తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. మన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

పండిన అరటిపండ్ల కంటే పచ్చి అరటికాయలో తక్కువ చక్కెర ఉంటుంది. దీనితో పాటు పచ్చి



అరటికాయలో ఉండే పెక్టిన్, రెసిస్టెంట్ స్టార్చ్ సాధారణ రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడానికి చాలా ముఖ్యమైనవి. అలాగే, పచ్చి అరటికాయ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి.

పచ్చి అరటికాయలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది ఆరోగ్యకరమైన కణాలను ఆక్సీకరణ నష్టం నుండి కూడా రక్షిస్తుంది. దీనితో పాటు పచ్చి అరటికాయలో విటమిన్ సి, బీటా-కెరోటిన్ వంటి బయోయాక్టివ్ పదార్థాలు, లుటీన్, జియాక్సంతిన్ వంటి ఇతర ఫైటోన్యూట్రియెంట్లు ఉంటాయి. ఇవి వాపును తగ్గిస్తాయి.

# క్రీడలు



## శుబ్‌మన్ గిల్ అరుదైన ఫీట్.. డేవిడ్ వార్నర్ రికార్డు బద్దలు



స్పోర్ట్స్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): ఐపీఎల్-2025లో అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో ఒకే వేదికలో అతి తక్కువ ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు మైలు రాయిని అందుకున్న రెండో ప్లేయర్‌గా గిల్ నిలిచాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో గిల్ వెయ్యి ఐపీఎల్ పరుగులను పూర్తి చేసుకున్నాడు.తద్వారా ఈ ఫీట్‌ను గిల్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటివరకు ఈ రికార్డు ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్, సన్‌రైజర్స్ మాజీ సారథి డేవిడ్ వార్నర్ పేరిట ఉండేది. వార్నర్ హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ మైదానంలో 22 ఇన్నింగ్స్‌లలో 1000 పరుగులు మైలు రాయిని అందుకున్నాడుతాజా మ్యాచ్‌తో వార్నర్ రికార్డును గిల్ బ్రేక్ చేశాడు. ఇక అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో వెస్టిండీస్ క్రికెట్ దిగ్గజం క్రిస్ గేల్ అగ్రస్థానంలో ఉన్నాడు. గేల్ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో 19 ఇన్నింగ్స్‌లలోనే ఈ ఫీట్‌ను అందుకున్నాడు.

ఇక శుబ్‌మన్ గిల్ ఓవరాల్‌గా తన ఐపీఎల్ కెరీర్‌లో ఇప్పటివరకు 105 మ్యాచ్‌లు ఆడి 3287 పరుగులు చేశాడు. అతడి ఇన్నింగ్స్‌లలో 4 సెంచరీలు ఉన్నాయి. ఇక ఈ మ్యాచ్‌లో గిల్ 38 పరుగులు చేసి ఔటయ్యాడు. 11 ఓవర్లు ముగిసే సరికి గుజరాత్ వికెట్ నష్టానికి 101 పరుగులు చేసింది.

## నేపాల్ కోచ్‌గా వరల్డ్ కప్ హీరో.. పసికూన రాత మారుస్తాడా..?

స్పోర్ట్స్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): నేపాల్ క్రికెట్ బోర్డు పురుషుల జట్టుకు కొత్త హెడ్‌కోచ్‌ను నియమించింది. సుదీర్ఘ అనుభవజ్ఞుడైన స్టువార్ట్ లా ను ప్రధాన కోచ్‌గా ఎంపిక చేసింది. ఆస్ట్రేలియా మాజీ ఆటగాడైన స్టువార్ట్ త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నాడు. ఈ ఆసీస్ మాజీ ఆటగాడు రెండేళ్ల పాటు సేవలందించనున్నాడు.



ఇంతకుముందు కోచ్‌గా పని చేసిన మాంటీ దేశాయ్ పదవీకాలం ఫిబ్రవరిలో ముగిసింది. జూన్‌లో వరల్డ్ కప్ లీగ్ 2 మ్యాచ్‌లు ఉన్నాయి. దాంతో, కొత్త కోచ్ ఎంపిక అనివార్యమైంది.


ఈ క్రమంలోనే గతంలో వెస్టిండీస్, బంగ్లాదేశ్, శ్రీలంక, అఫ్గనిస్థాన్.. వంటి జట్లకు కోచ్‌గా పనిచేసిన స్టువార్ట్‌ను నేపాల్ క్రికెట్ పెద్దలు సంప్రదించారు. తర్జాతీయ క్రికెట్‌లో పసికూనగా ముద్ర పడిన తమ టీమ్ రాత మార్చేందుకు అతడిని ఏరికోరి మరీ కోచ్‌గా నియమించింది నేపాల్ బోర్డు.

ఆస్ట్రేలియా తరపున 54 వన్డేలు, ఒకే ఒక టెస్టు ఆడిన స్టువార్ట్.. 1966 వరల్డ్ కప్ రన్నరప్ జట్టులో సభ్యుడు. వీడ్కోలు తర్వాత కోచ్‌గా అవతారమెత్తిన అతడు.. నిరుడు అమెరికా జట్టు టీ20 వరల్డ్ కప్‌లో సంచలన విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అందుకే తమ జట్టును గాడీలో పెట్టేందుకు.. మళ్లీ విజయాల బాట పట్టించేందుకు ఈ ఆసీస్ మాజీనే సరైనోడు అని భావించింది నేపాల్ బోర్డు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా అతడిని హెడ్‌కోచ్‌గా ప్రకటించింది.

జూన్‌లో ముక్కోణపు సిరీస్

అంతర్జాతీయ స్థాయిలో పలు జట్లకు కోచ్‌గా సేవలందించిన అనుభవం స్టువార్ట్‌కు ఉంది. అతడి హయాంలోనే బంగ్లాదేశ్ అండర్-19 జట్టు 2022లో ఆసియా కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతేకాదు ఆస్ట్రేలియా జట్టుకు బ్యాటింగ్ కోచ్‌గానే కొన్నాళ్లు కొనసాగాడు స్టువార్ట్. నేపాల్ జట్టు విషయానికొస్తే.. 2023లో ఆసియా కప్ పోటీలకు తొలిసారి అర్హత సాధించింది. నిరుడు టీ20 వరల్డ్ కప్‌లోనూ ఆడింది. కానీ, మూడు మ్యాచుల్లో ఓటమితో నిరాశపరిచింది. వరల్డ్ కప్ లీగ్ 2లో భాగంగా ఈ ఏడాది జూన్‌లో స్కాట్లాండ్, నెదర్లాండ్స్, నేపాల్ మధ్య ముక్కోణపు సిరీస్ జరుగనుంది. ఈ సిరీస్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నేపాల్.. స్టువార్ట్ సలహాలు, సూచనలతో అదిరే ప్రదర్శన చేయాలనుకుంటుంది.

## గురీందర్‌వీర్ సింగ్ జాతీయ రికార్డు



స్పోర్ట్స్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్):భారత యువ అథ్లెట్ గురీందర్‌వీర్ సింగ్ 100 మీటర్ల పరుగులో జాతీయ రికార్డు నెలకొల్పాడు. పంజాబ్‌కు చెందిన 24 ఏళ్ల గురీందర్‌వీర్ సింగ్.. ఇండియన్ గ్రాండ్ ప్రిలో ఈ ఘనత సాధించాడు. శుక్రవారం జరిగిన పోటీల్లో అతను10.20 సెకన్లలో లక్ష్యాన్ని చేరాడు. గతంలో ఈ రికార్డు మణికంఠ హొబ్లిధార్ (10.23 సెకన్లు) పేరిట ఉండగా... తాజాగా గురీందర్ ఆ రికార్డును బద్దలు కొట్టాడు.

2021లో 10.27 సెకన్లలో వంద మీటర్లు పరిగెత్తిన ఈ పంజాబ్ స్ప్రింటర్... ఇప్పుడు దాన్ని సరిచేశాడు. ఇదే పోటీల్లో మణికంఠ 10.21 సెకన్లలో గమ్యాన్ని చేరి రెండో స్థానంలో నిలిచాడు. అతడికిదే వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన. గత కొంతకాలంగా ఈ ఇద్దరి మధ్య రసవత్తర పోరు సాగుతోంది. అమ్లన్ బొర్గోహై (10.43 సెకన్లు) మూడో స్థానంతో రేసును ముగించాడు. గురీందర్‌వీర్ సింగ్ 2021, 2024లో ఇంటర్ స్టేట్ చాంపియన్‌షిప్‌లో పసిడి పతకాలు సాధించాడు.

## జొకోవిచ్ అరుదైన రికార్డు




స్పోర్ట్స్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): సెర్బియా టెన్నిస్ స్టార్ నొవాక్ జొకోవిచ్ అరుదైన రికార్డు ఖాతాలో వేసుకున్నాడు. మయామి ఓపెన్ ఏటీపీ-1000 మాస్టర్స్ టోర్నీలో సెమీఫైనల్‌కు చేరాడు. తద్వారా ఏటీపీ మాస్టర్స్-1000 టోర్నీ సెమీఫైనల్‌కు చేరిన పెద్ద వయస్కుడిగా నిలిచాడు. గతంలో ఈ రికార్డు రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) పేరిట ఉంది. 37 ఏళ్ల జొకోవిచ్ శుక్రవారం పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో 6-3, 7-6 (7/4)తో సెబాస్టియన్ కొర్డా (అమెరికా)పై విజయం సాధించాడు.

1 గంట 24 నిమిషాల పాటు సాగిన పోరులో నాలుగో సీడ్ జొకోవిచ్ 11 ఏస్‌లు కొట్టగా... కోర్డా ఏడు ఏస్‌లకు పరిమితమయ్యాడు. సెర్బియా వీరుడు రెండు బ్రేక్ పాయింట్లు కాచుకోవడంతో పాటు ఒక దశలో వరుసగా 12 పాయింట్లు సాధించి ఆధిక్యం కనబర్చాడు. ఇప్పటికే ఆరుసార్లు మయామి ఓపెన్ టైటిల్ చేజిక్కించుకున్న జొకోవిచ్ ఏడోసారి చాంపియన్‌గా నిలిచేందుకు రెండడుగుల దూరంలో ఉన్నాడు.

సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ మధ్యలో గాయం కారణంగా తప్పుకున్న జొకోవిచ్... ఇటీవల ఇండియన్ వెల్స్ టోర్నీ తొలి రౌండ్‌లో పరాజయం పాలయ్యాడు. గ్రాండ్‌స్లామ్ చాంపియన్ పీటర్ కొర్డా కుమారుడైన సెబాస్టియన్ కొర్డా... రెండో సెట్ ఆరంభంలో 4-1తో ఆధిక్యంలో నిలిచినా... దాన్ని చివరి వరకు కొనసాగించలేకపోయాడు. మరోవైపు మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ సబలెంక (బెలారస్) 6-2, 6-2తో జాస్మిన్ పావోలిని (ఇటలీ)పై గెలుపొందింది. తద్వారా తొలిసారి మయామి ఓపెన్ ఫైనల్లో అడుగుపెట్టింది.

## ఆసియా చాంపియన్‌షిప్‌లో మనీషాకు గోల్డ్?

స్పోర్ట్స్ న్యూస్ ,29 మార్చి(క్రాంతిన్యూస్): ఇండియా రెజ్లర్ మనీషా భన్వాలా.. ఆసియా చాంపియన్‌షిప్‌లో గోల్డ్ మెడల్‌తో మెరిసింది. శుక్రవారం జరిగిన విమెన్స్ 62 కేజీల ఫైనల్లో మనీషా 8-7తో ఒకే జు కిమ్ (కొరియా)పై నెగ్గింది. సెమీస్‌లో మనీషా 5-1తో కల్మిరా బిలింబెక్ కిజి (కిర్గిస్తాన్)పై గెలిచింది. అంతకుముందు జరిగిన క్వాలిఫికేషన్‌లో టైనస్ దుబెక్ (కజకిస్తాన్)పై నెగ్గిన మనీషా క్వార్టర్స్‌లో 3-0తో హనిబిట్ లీ (కొరియా)ను ఓడించింది. 53 కేజీల బౌట్‌లో అంతిమ్ పంఘల్ 10-0తో మెంగ్ సుయాన్ సీహ్ (చైనీస్‌తైపీ)పై గెలిచి బ్రాంజ్ మెడల్‌ను సాధించింది. అంతకుముందు జరిగిన క్వార్టర్స్‌లో అంతిమ్ 10-6తో జిన్ జెంగ్ (చైనా)ను ఓడించింది. కానీ సెమీస్‌లో 0-10తో అంతిమ్ కొయెకా (జపాన్) చేతిలో ఓడింది. అయితే కొయెకా ఫైనల్‌కు వెళ్లడంతో అంతిమ్‌కు బ్రాంజ్ మెడల్ ఫైట్ ఆడే చాన్స్ వచ్చింది.



# కన్నప్ప విడుదల వాయిదా..


## అధికారికంగా ప్రకటించిన మంచు విష్ణు



మంచు ఫ్యామిలీ నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప . దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. అయితే ఈ సినిమాను మొదటగా ఏప్రిల్ 25న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మూవీని వాయిదా వేసినట్లు మంచు విష్ణు వెల్లడించారు. వీఎఫ్ఎక్స్ ఆలస్యం అవుతుండడంతో ఈ మూవీని వాయిదా వేసినట్లు విష్ణు ప్రకటించాడు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ప్రెస్ నోట్ విడుదల చేశాడు.

ప్రియమైన అభిమానులకు, సినీ ప్రేమికులకు విజ్ఞప్తి.. కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ పనలు అద్భుతంగా సాగుతున్నాయి. ఈ సినిమాను అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం. ఈ ప్రాజెక్ట్ గొప్పగా రావడానికి మాకు మరింత సమయం పట్టేలా ఉంది. ఎందుకంటే ఒక ముఖ్యమైన ఎపిసోడ్‌కు మంచి VFX అవసరం. దాని వలన సమయం పడుతుంది. మూవీ విడుదల ఆలస్యం అవుతున్నందుకు అభిమానులకు, సినీ ప్రియులకు క్షమాపణలు చెబుతున్నాం. త్వరలోనే కొత్త తేదీతో మీ ముందుకు వస్తామంటూ విష్ణు రాసుకోచ్చాడు.

# తిరిగి సినిమాల్లోకి వస్తానంటే వద్దన్నారు



సుమారు 10 ఏళ్ల విరామం తర్వాత 'వేద్'లో యాక్ట్ చేసి విజయాన్ని అందుకున్నారు నటి జెనీలియా. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఇన్నేళ్ల పాటు విరామం తీసుకోవడానికి గల కారణం గురించి మాట్లాడారు. కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు.. తెలిసిన వాళ్లు ఎవరూ ప్రోత్సహించలేదని చెప్పారు. వారి మాటల వల్ల తాను ఎంతో బాధపడ్డానని అన్నారు.

'ఎల్2: ఎంపురాన్' వివాదం.. ఆ సీన్స్ కట్: నిర్మాత

"కెరీర్ పరంగా సక్సెస్ లేదా ఫెయిల్యూర్‌కు నేను ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వను. జయాపజయాలు మన జీవితంలో భాగమే. కాబట్టి, వాటి కంటే కూడా, మనం ఎలా జీవితాన్ని కొనసాగిస్తున్నామనేది ముఖ్యం. ఒక నటిగా దాదాపు ఆరు భాషల్లో పనిచేశా. పిల్లలు పుట్టిన తర్వాత యాక్టింగ్‌కు దూరం కావాలనిపించింది. ఇటీవల తిరిగి కమ్ బ్యాక్ ఇవ్వాలని నిర్ణయించుకున్నప్పుడు తెలిసిన వాళ్లెవరూ ప్రోత్సహించలేదు. 'పదేళ్ల తర్వాత తిరిగి సినిమాల్లోకి వస్తున్నావా? ఇది ఏమాత్రం వర్కౌట్ కాదు' అని నిరాశ పరిచారు. ధైర్యం చేసి సినిమాల్లోకి తిరిగి వచ్చా. రితేశ్‌తో కలిసి నటించిన 'వేద్' మంచి విజయాన్ని అందుకుంది. కాబట్టి అన్ని విషయాల్లో ఇతరులను నమ్మడానికి లేదు" అని జెనీలియా చెప్పారు. ఈ పదేళ్ల కాలంలో తన గురించి, పిల్లలు, కుటుంబం గురించి మాత్రమే తాను ఎక్కువగా దృష్టి పెట్టానని వివరించారు.

ముంబయికి చెందిన జెనీలియా 'తుజే మేరీ కసమ్' (2003)తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. తెలుగులో 'సై', 'బొమ్మరిల్లు', 'రెడీ' వంటి ఎన్నో కుటుంబ, ప్రేమ కథా చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు. తొలి సినిమా షూటింగ్ సమయంలోనే ఆమెకు బాలీవుడ్ నటుడు రితేశ్‌తో పరిచయం ఏర్పడింది. కొంతకాలానికి వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత ఆమె సినిమాలకు దూరమయ్యారు. సుమారు 10 ఏళ్లు విరామం తీసుకున్నారు. ఇటీవల 'వేద్'తో రీ ఎంట్రీ ఇచ్చారు. 'మజిలీ' చిత్రానికి మరాఠీ రీమేక్‌గా వచ్చిన సినిమానే 'వేద్'. జెనీలియా యాక్టింగ్‌ను సినీ ప్రియులు మెచ్చుకున్నారు. గృహిణి పాత్రలో ఆమె ఒదిగిపోయారన్నారు.

# అవన్నీ నా నిర్ణయాలే..

## ఆ అవకాశం కూడా వస్తుందేమో



ఒక నటుడి నుంచి స్టార్‌ను వేరే చేసిది వాళ్ల ఎంపికలేనని కథానాయిక రష్మిక అన్నారు. సల్మాన్‌ఖాన్‌తో కలిసి ఆమె నటించిన తాజా యాక్షన్ థ్రిల్లర్ 'సికిందర్' . ఏఆర్ మురుగదాస్ దర్శకుడు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం రంజాన్ సందర్భంగా మార్చి 30న ప్రేక్షకులను పలకరించడానికి రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమాల్లో సల్మాన్‌తో రష్మిక కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొత్త సవాళ్లను ఎప్పుడూ స్వీకరిస్తానని తెలిపారు. అంతేకాదు, దక్షిణాదిలో ఉన్న పోటీతత్వంపైనా మాట్లాడారు. "మీ ఎంపికలే మిమ్మల్ని నటుడి నుంచి స్టార్‌గా వేరు చేస్తాయి' అని ఓ పుస్తకంలో చదివాను. వివిధ చిత్ర పరిశ్రమల్లో పనిచేయాలనుకోవడం నా ఛాయిస్. కన్నడ, తెలుగు, తమిళ, హిందీలో చేశా. రాబోయే రోజుల్లో మలయాళంలోనూ చేయాలనుంది. ఆ అవకాశం కూడా వస్తుందని ఆశిస్తున్నా. ఇప్పటివరకూ నేను చేసిన సినిమాలన్నీ నా సొంత నిర్ణయాలే. నాకెవరి నుంచి సూచనలు, సలహాలు లేవు. కూర్గ్ నుంచి కన్నడ పరిశ్రమకు వచ్చి, అక్కడ తొలి అవకాశాన్ని అందుకున్నాను, ఆ తర్వాత తమిళ, హిందీ భాషల్లో నటించాను అదే సమయంలో వారెవరూ నాకు తెలియదు. నా జీవితం నాదే. ఈ నిర్ణయాల వల్ల రేపు ఏం జరిగినా దానికి పూర్తి బాధ్యత కూడా నాదే. ఇక పోటీ అంటారా? దానితో నాకు సంబంధం లేదు. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకుంటూ వెళ్లడమే" అని రష్మిక అభిప్రాయపడ్డారు.

రష్మిక మాటలను సల్మాన్ కొనసాగిస్తూ, పోటీతత్వం ఉండాలని అన్నారు. అది మనం మరింత ఎదగడానికి ఉపయోగపడుతుందని వ్యాఖ్యానించారు. అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తున్న రష్మిక.. ఆయా రాష్ట్రాలకు వెళ్లినప్పుడు అక్కడి భాషనే మాట్లాడతానని తెలిపారు. ముఖ్యంగా హిందీలో మాట్లాడేటప్పుడు ఎక్కడ తప్పుగా మాట్లాడతానోనని మరింత జాగ్రత్తగా ఉంటానని వివరించారు. ఇటీవల విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో రూపొందిన 'ఛావా'తో మంచి విజయాన్ని అందుకున్న రష్మిక... ఇప్పుడు 'సికిందర్'తో అలరించడానికి సిద్ధమయ్యారు. అలాగే శేఖర్ కమ్ముల దర్శకత్వంలో 'కుబేర'తో పాటు,'ది గర్ల్‌ఫ్రెండ్', 'థామా' చిత్రాల్లోనూ నటిస్తున్నారు.

# సిద్ధార్థ్ ఎంతో సరదా మనిషి..: అదితిరావ్ హైదరీ



తన భర్త, నటుడు సిద్ధార్థ్ ఎంతో సరదా మనిషి అని నటి అదితిరావ్ హైదరీ తెలిపారు. తన ఇష్టానికి ఆయన ఎక్కువ విలువ ఇస్తారని చెప్పారు. ఆయనతో ఉంటే తాను ఎంతో సంతోషంగా ఉంటానని తాజాగా ఓ కార్యక్రమంలో చెప్పారు.

"నాకు, నా కుటుంబానికి సిద్ధూ ఎంతో విలువ ఇస్తుంటాడు. కుటుంబసభ్యులతో కలివిడిగా ఉంటాడు. కలిసి ఉండటం తనకు బాగా నచ్చుతుంది. ఉమ్మడి కుటుంబంలో పుట్టి పెరిగిన నాకు అతనిలో ఆ లక్షణం ఎంతగానో నచ్చింది. వ్యక్తిగతంగా తను చాలా సరదా మనిషి. చుట్టూ ఉన్నవాళ్లను సంతోషంగా ఉంచాలనుకుంటాడు. తనతో పెళ్లి ప్రస్తావన వచ్చినప్పుడు.. నేను ఒక్క నిమిషం కూడా ఆలోచించలేదు. వెంటనే ఓకే చెప్పేశాను" అని ఆమె చెప్పారు. సిద్ధార్థ్ అద్భుతంగా పాడతాడని, డ్యాన్స్ చేస్తాడని అదితి తెలిపారు. తన దృష్టిలో ఆయన గొప్ప నటుడని అన్నారు.

2021లో విడుదలైన 'మహాసముద్రం' కోసం సిద్ధార్థ్, అదితి తొలిసారి కలిసి వర్క్ చేశారు. ఆ సినిమా షూట్‌లోనే వీరిద్దరి మధ్య స్నేహం కుదిరింది. కొంతకాలానికి అది ప్రేమకు దారి తీసింది. హైదరాబాద్‌లో తన నాన్నమ్మ కట్టించిన స్కూల్ తమ కుటుంబానికి ఎంతో ప్రత్యేకమని.. ఆ పాఠశాల వేదికగా సిద్ధార్థ్ తనకు ప్రపోజ్ చేశాడని అదితి ఓ సందర్భంలో చెప్పారు. ఆయన ప్రేమను వ్యక్తపరిచిన తీరు తనకెంతో నచ్చిందన్నారు. గతేడాది సెప్టెంబర్‌లో సిద్ధార్థ్ - అదితి వివాహం జరిగింది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com